నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
10 సెప్టెంబర్
2024
పేజీలు 8

గుంటూరు
పల్నాడు





## 400 పంచాయతీలకు రూ. 4 కోట్లు
# విరాళంగా ఇచ్చిన పవన్




- వరదలతో నష్టపోయిన పంచాయతీలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేయూత
- రాష్ట్రవ్యాప్తంగా 19 కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ
- పవన్ కళ్యాణ్ నిర్ణయం చరిత్రలో నిలిచిపోతుంది : నాదెండ్ల మనోహర్
- పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పంచాయతీలను అభివృద్ధి చేసుకుందాం
- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నేతలు



**ఉమ్మడి గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని, మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో సాకారం చేసుకుందామని ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సర్పంచులకు ఇవ్వాల్సిన అధికారం ఇవ్వలేదని ధ్వజమెత్తారు. బటన్లు నొక్కాం... బటన్లు నొక్కాం అంటూనే రాత్రికి రాత్రే 14వ ఆర్థిక సంఘం, 15వ ఆర్థిక సంఘం నిధులను పక్కదారి పట్టించారని చెప్పారు. గత ఐదేళ్ల పాలనలో కనీసం వీధి దీపాలు వేయించుకునే పరిస్థితి కూడా గ్రామాల్లో లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పంచాయతీలకు భారీ విరాళం ప్రకటించి, ఆ మొత్తాలను నేరుగా పంచాయతీల ఖాతాల్లోకి జమ చేసిన ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుంది అన్నారు.

భారీ వర్షాలు, వరదలు కారణంగా ముంపుకు గురైన 400 గ్రామ పంచాయతీలకు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ సొంత నిధుల నుంచి ప్రకటించిన రూ. 4 కోట్లు పంచాయతీకి రూ. లక్ష చొప్పున పంపిణీ కార్యక్రమం సోమవారం సాయంత్రం రాష్ట్రవ్యాప్తంగా జరిగింది. మొత్తం 19 కేంద్రాల్లో నాలుగు వందల చెక్కులను ఆయా పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో కూటమి పక్షాలకు చెందిన ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. తెనాలిలో ఈ చెక్కులను మనోహర్ గారు చేతుల మీదుగా 25 పంచాయతీలకు అందజేశారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... "భారీ వర్షాలు, ఎగువ ఉన్న రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వచ్చిన వరదతో మన ప్రాంతానికి తీవ్ర నష్టం జరిగింది. ఎవరూ ఊహించని విధంగా ప్రకాశం బ్యారేజ్ నుంచి రికార్డు స్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీటిని కిందకు విడుదల చేశాం. బ్యారేజ్ దిగువన ఉన్న లంక గ్రామాలు, కరకట్ట వెంబడి ఉన్న ప్రాంతాలు గుండెల్ని అరచేతితో పట్టుకొని వణికిపోయాయి. బుడమేరు ఉప్పొంగడం, ఒకటికి నాలుగు రెట్లు వరద రావడంతో విజయవాడ నీట మునిగింది. మొత్తం అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడంతో ఆస్తి, ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించాం. వరదలో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ప్రతి కుటుంబానికి తక్షణసాయం అందేలా చర్యలు తీసుకుంటున్నాం.

**రాష్ట్ర అభివృద్ధి, ప్రజాక్షేమమే ఆయన ధ్యేయం**

కొంతమంది నాయకులు పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తారు కానీ ఆచరణలోకి

మిగతా 2వ పేజీలో

## సుమారు 45 లక్షల ఖరీదు చేసే మద్యం బాటిల్స్ ధ్వంసం





**గుంటూరు, మేజర్ న్యూస్ :**

గుంటూరు జిల్లాలో పలు కేసుల్లో పట్టుకున్న మద్యం బాటిల్స్ ను సోమవారం గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాలతో నల్లచెరువులోని డంపింగ్ యార్డ్ వద్ద బులడోజర్ తో ఆ బాటిల్స్ ధ్వంసం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎలక్షన్ నిమిత్తం పలు కేసుల్లో గుంటూరు జిల్లాలో మద్యం బాటిళ్లను పట్టుకున్నారు, సోమవారం నల్లచెరువులోని డంపింగ్ యార్డ్ వద్ద పోలీసు అధికారులతో బుల్డోజర్ తో మద్యం బాటిల్స్ ను ధ్వంసం చేశారు. సుమారు మద్యం బాటిల్ల విలువ 45 లక్షల రూపాయలు ఉంటుందని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మీడియాకు తెలిపారు.



## ఉచిత ఇసుక తరలించే వాహనాలు నిర్ణయించిన ధర తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను తరలించే రవాణా వాహనదారులు ప్రభుత్వం నిర్దేశించిన ధరలను మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మీ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ ఇసుక రవాణా చేసే వాహనాలకు రాష్ట్ర మైనింగ్ శాఖ నిర్ణయించిన ధరలపై మైనింగ్, రవాణా శాఖ, జిల్లాలోని ఇసుక

మిగతా 2వ పేజీలో

## ఉచిత ఇసుక తరలించే వాహనాలు నిర్ణయించిన ధర తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

రవాణా చేసే వాహనదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం వినియోగదారులకు ఉచితంగా అందించే ఇసుకను రవాణా చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా వాహనదారులు కి.మీ ఒకే ధరను వసూలు చేసేందుకు రాష్ట్ర మైనింగ్ శాఖ ధరలు నిర్ణయించదని, దీనిని అమలు చేసేందుకు జిల్లాలో ఇసుక రవాణా చేసే వాహనదారులతో సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయాలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ట్రాక్టరు, ఆరు, పది టైర్ల లారీకి కి.మీ వారీగా టన్నుకు వసూలు చేసేందుకు నిర్ణయించిన ధరల వివరాలను జిల్లా కలెక్టర్ సమావేశంలో తెలిపారు. దీనిపై ఇసుక రవాణా చేసే వాహనదారులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ అయిల్, నిర్వహణ చార్జీలు, డ్రైవర్, ఇతర ఖర్చులు దృష్టిలో ఉంచుకొని ఇసుక రవాణా చేసే వాహనాలకు ట్రాక్టరుకు (4.5 ఎం.టీ), ఆరు టైర్ల లారీ (10 ఎం.టీ), పది టైర్ల లారీ(18 ఎం.టీ) లకు కిలో మీటరుకు రూ.200 చొప్పున ఇస్తేనే గిట్టుబాటు అవుతుందని తెలిపారు. వాహనదారులు తెలిపిన అభిప్రాయాలను రాష్ట్ర మైనింగ్ శాఖ అధికారులకు తెలియచేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఇసుక రవాణా చేసే వాహనదారులు తెలిపిన ఇతర అంశాలైన స్టాక్ యార్డుల వద్ద క్యూలైన్లు సక్రమంగా నిర్వహించటం, వాహనాలు మైనింగ్ శాఖ రిజిస్ట్రేషన్, నగరాల్లోని పగటి వేళ ఇసుక వాహనాల అనుమతి, వినియోగదారులతో ఇసుక అన్ లోడింగ్ సమయంలో పేమెంట్ కు ఇబ్బంది లేకుండా ఆన్ లైన్ లోనే నగదు చెల్లింపులు తదితర అంశాలను అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. సమావేశంలో జిల్లా మైనింగ్ శాఖ డీడీ చంద్రశేఖర్, ఆర్టీవో గోపాల్, జిల్లాలో ఇసుక రవాణా చేసే వాహనదారులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థలు ఇబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారు : కమిషనర్ శ్రీనివాసులు వెల్లడి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పునరావాస, సహాయ చర్యల కోసం గుంటూరు నగరపాలక సంస్థ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్న కారణంగా నగరంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాలో ఏ సమస్య తలెత్తినా నగరపాలక సంస్థ 24 గంటలు అందుబాటులో ఉండే కాల్ సెంటర్ కి ఫిర్యాదు చేయవచ్చని, వరదల వలన కృష్ణా నది నీటిలో టర్బిడిటి (బురద సాంద్రత) అధికంగా ఉన్నందున నగర పజలు కాచి చల్లార్చిన నీటినే త్రాగాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్ గారు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు, సమగ్ర సర్వే, సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి గుంటూరు నగరపాలక సంస్థ నుండి 5 వందలు మంది ప్రజారోగ్య కార్మికులు, 50 మంది శానిటేషన్, 60 మంది ఇంజినీరింగ్, 60 మంది పట్టణ ప్రణాళిక, 90 అడ్మిన్ కార్యదర్శులు పాల్గొంటున్నారన్నారు. 20 మంది పర్యవేక్షణ అధికారులు కూడా ఆయా విధుల్లో ఉన్నారన్నారు. దీని వలన గుంటూరు నగరంలో పారిశుధ్యం, త్రాగునీటి సరఫరాలో స్థానికంగా ఏ సమస్య తలెత్తినా సత్వర పరిష్కారం కోసం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా కాల్ సెంటర్ ని ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు తమ సమస్యలపై 0863-2345103, 104 నంబర్లకు కాల్ చేయడం లేదా 98499 08391 నంబర్ కి వాట్స్ అప్ చేయవచ్చని పేర్కొన్నారు. నగర ప్రజలు కూడా నగరపాలక సంస్థ సరఫరా చేసే త్రాగునీటిని విధిగా కాచి చల్లార్చి వినియోగించాలని కోరారు. ప్రజారోగ్య విభాగ అధికారులు అంటు వ్యాధులు ప్రబలకుండా చెత్త నిల్వ ఉన్న ప్రాంతాలు, వల్నర్బుల్ పాయింట్స్ లో బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.

## వరద బాధితుల సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విజయవాడ ఒకటో వార్డులో ఇటీవల వచ్చిన వరదల కారణంగా ఇబ్బందిపడిన కుటుంబాలను స్వయంగా కలిసి ఎన్యుమరేషన్ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించి నష్టపోయిన ప్రతి కుటుంబ వివరాలను పొందుపరచాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అధికారులను సూచించారు. ఇంకా కొన్ని కాలనీలలో రోడ్లు ఇళ్ల మధ్యలో నీరు నిల్వ ఉండడంతో పెద్దపెద్ద మోటర్లను ఇంజన్లు పెట్టి నీరు తోడించే కార్యక్రమంలో పాల్గొన్నారు. మీరు నిల్వ ఉండటం వలన అంటు రోగాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ప్రజలకు వివరించి అంటూ వ్యాధుల నివారణకు తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారు లకు ఆదేశించారు. ఈ సహాయక చర్యల్లో మంత్రి ఆనం రామనారా యణ రెడ్డి పాటు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంత రామ్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# 400 పంచాయతీలకు రూ. 4 కోట్లు విరాళంగా ఇచ్చిన పవన్

(మొదటి పేజీ తరువాయి)



వచ్చేసరికి ప్రజలకు చేసింది శూన్యం. పవన్ కళ్యాణ్ ప్రతి క్షణం రాష్ట్ర అభివృద్ధి, ప్రజాక్షేమం గురించే ఆలోచిస్తారు. విజయవాడను వరద ముంచెత్తినప్పుడు పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ నుంచి 262 ప్రత్యేక బృందాలను వరద ప్రభావం లేని ప్రాంతాలనుంచి బాధిత ప్రాంతాలకు తరలించారు. వరద పీడిత పంచాయతీలను ఆదుకోవాలని ఒక్కో పంచాయతీకి రూ. లక్ష చొప్పున విరాళం ఇచ్చారు. గత ప్రభుత్వ పాలనలో దాదాపు 3 వేల మంది కౌలు రైతులు బలవన్మరణాలకు పాల్పడితే ప్రతి కుటుంబానికి చెరో లక్ష చొప్పున అందించి ఆర్థికంగా అండగా నిలిచారు. ఇప్పుడు 400 వరద ప్రభావిత పంచాయతీలకు చెరో లక్ష చొప్పున రూ. 4 కోట్లు అందించి పెద్ద మనసు చాటుకున్నారు.

**చరిత్రలో నిలబడిపోయే నిర్ణయం**

ఏ ప్రాంతంలోనైనా వరదలు సంభవించినప్పుడు మొదట రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఆస్తి నష్టం జరిగింది? ఎంత ప్రాణనష్టం జరిగింది? ఎన్ని హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది అని ఒక ప్రాథమిక అంచనా వేసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తాయి. కేంద్రం అందించిన సహాయంతో కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం అందిస్తాయి. 400 పంచాయతీలకు రూ.లక్ష చొప్పున ఇవ్వాలన్న పవన్ కళ్యాణ్ నిర్ణయం మాత్రం చరిత్రలో నిలిచిపోతుంది. పంచాయతీలకు అందించిన ఈ సొమ్ముతో వ్యాధులు ప్రబలకుండా వైద్య సేవలు, శానిటేషన్ పనులకు ఉపయోగించు కోవాలి. ప్రతి పంచాయతీని రోల్ మోడల్‌గా మార్చాలని పవన్ కళ్యాణ్ కష్టపడుతున్నారు. అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందిస్తున్నారని" అన్నారు.

**పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పంచాయతీలను అభివృద్ధి చేయాలి : మండలి బుద్ధప్రసాద్**

ఏ ప్రాంతంలోనైనా వరదలు సంభవించినప్పుడు మొదట రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఆస్తి నష్టం జరిగింది? ఎంత ప్రాణనష్టం జరిగింది? ఎన్ని హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది అని ఒక ప్రాథమిక అంచనా వేసుకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తాయి. కేంద్రం అందించిన సహాయంతో కలుపుకొని రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారం అందిస్తాయి. 400 పంచాయతీలకు రూ.లక్ష చొప్పున ఇవ్వాలన్న పవన్ కళ్యాణ్ నిర్ణయం మాత్రం చరిత్రలో నిలిచిపోతుంది. పంచాయతీలకు అందించిన ఈ సొమ్ముతో వ్యాధులు ప్రబలకుండా వైద్య సేవలు, శానిటేషన్ పనులకు ఉపయోగించుకోవాలి. ప్రతి పంచాయతీని రోల్ మోడల్ గా మార్చాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు కష్టపడుతున్నారు. అందుకు తగ్గ ప్రణాళికలు రూపొందిస్తున్నారని" అన్నారు.

**చరిత్రలో నిలిచిపోయే నాయకుడు పవన్ : ఎంపీ బాలశౌరి**

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదల రూపంలో ముంచుకొచ్చిన విపత్తు నుండి పంచాయతీలకు తక్షణ ఉపశమనం కల్పించేందుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధుల నుంచి రూ. 4 కోట్లు ప్రకటించారని, రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఇంత భారీ మొత్తంలో సొంత నిధులు ఖర్చు చేసిన ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి గారు స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో సర్పంచులు పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పెనమలూరు, పామర్రు, గుడివాడ నియోజకవర్గాల పరిధిలో వర్షాలు, వరద కారణంగా ముంపుకు గురైన 22 గ్రామ పంచాయతీలకు పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ. లక్ష చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కంకిపాడు రాయల్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యేలు బొడే ప్రసాద్ వర్ల కుమార్ రాజా గార్లతో కలసి పంచాయతీల సర్పంచ్ లు, కార్యదర్శులకు చెక్కులు అందజేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మచిలీపట్నం ఇంఛార్జ్ బండి రామకృష్ణ, పామర్రు, పెనమలూరు నియోజకవర్గాల సమన్వయకర్తలు తాడిశెట్టి నరేష్, ముప్పా రాజా తదితరులు పాల్గొన్నారు. విజయవాడ రూరల్ గన్నవరం, మైలవరం నియోజకవర్గాల పరిధిలో వరద ముంపుకు గురైన 17 పంచాయతీలకు ప్రసాదం పాడులోని హెూటల్ మధువన్ గ్రాండ్ లో పవన్ కళ్యాణ్ పంపిన చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని చెక్కులు అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని యలమంచిలి మండల కేంద్రంలో జనసేన పార్టీ ప్రచార విభాగం ఛైర్మన్ గవర ఉదయ శ్రీనివాస్(బన్నీ వాస్) ఆధ్వర్యంలో పంచాయతీలకు రూ. లక్ష చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. తమ్మినీడి ఉమా నరసింహ కళ్యాణ మండపంలో ముంపునకు గురైన 11 పంచాయతీలకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన రూ. లక్ష చొప్పున మొత్తం రూ. 11 లక్షలు నరసాపురం శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ పార్టీ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు తదితరుల చేతుల మీదుగా ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బా రాయుడు, బోణం చినబాబు తదితరులు పాల్గొన్నారు.

**మైలవరం, తిరువూరుల్లో రూ.46 లక్షల చెక్కులు**

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా విజయవాడ తర్వాత తీవ్ర నష్టం సంభవించిన నియోజకవర్గాలు మైలవరం, తిరువూరు. ఈ రెండు నియోజకవర్గాల పరిధిలో 46 గ్రామాలు వరద ప్రభావానికి లోనైనట్టు పంచాయతీరాజ్ శాఖ గుర్తించింది. ఈ మొత్తం పంచాయతీలకు ఒకే వేదికపై పవన్ కళ్యాణ్ పంపిన రూ. 46 లక్షల చెక్కులను ఆయా గ్రామ సర్పంచులు, కార్యదర్శులకు అందజేశారు. సోమవారం జి.కొండూరు మండల కమ్యూనిటీ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులు పంపిణీ చేశారు. జనసేన పార్టీ మైలవరం ఇంఛార్జ్ అక్కల రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ ఇంఛార్జ్ నూతలపాటి బాల, పార్టీ తిరువూరు నమన్వయకర్త మనుబోలు శ్రీనివాస్, కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. పోలవరం నియోజకవర్గ పరిధిలో 31 పంచాయతీలకు ఒక్కో పంచాయతీకి రూ. లక్ష చొప్పున రూ. 31 లక్షల చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గారు అందజేశారు. కొయ్యలగూడెం మండలం, వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో 31 పంచాయతీలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వానికి వేసిన ఓటు వృథా కానివ్వమని, పవన్ కళ్యాణ్ గ నాయకత్వంలో ప్రతి పంచాయతీని అభివృద్ధి చేసే ప్రణాళికలు ముందుకు తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కరాటం సాయి తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలో 21 గ్రామ పంచాయతీలు అధిక వర్షాల కారణంగా వచ్చిన వరదల్లో ముంపుకు గురయ్యాయి. ఈ 21 పంచాయతీలకు పవన్ కళ్యాణ్ ప్రకటించిన సాయం పంచాయతీకి రూ. లక్ష సోమవారం సాయంత్రం కూటమి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా జనసేన పార్టీ నాయకులు దగ్గరుండి పంపిణీ చేశారు. స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ చేతుల మీదుగా ఆయా పంచాయతీలు సర్పంచులు, కార్యదర్శులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జగ్గయ్యపేట పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బాడిశ మురళీకృష్ణ, ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియాశెట్టి శ్రీకాంత్, నియోజకవర్గానికి చెందిన మూడు పార్టీల నేతలు పాల్గొన్నారు. పెదకూరపాడు నియోజకవర్గం పరిధిలోని 40 గ్రామ పంచాయతీలకు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ గారి చేతుల మీదుగా రూ. లక్ష చొప్పున చెక్కుల పంపిణీ చేశారు. గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ ఇంఛార్జ్ ఆలోకం సుధాకర్, నేషనల్ పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు జాస్తి వీరాంజనేయులు, పెదకూరపాడు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ యర్రంశెట్టి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. కర్నూలు జిల్లాలోనూ రెండు గ్రామ పంచాయతీలు వరద ముంపుకు అతలాకుతలం అయ్యాయి. నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని ఆ రెండు పంచాయతీలకు పవన్ కళ్యాణ్ పంపిన రూ. లక్ష చెక్కులు స్థానిక శాసన సభ్యులు గిత్త జయసూర్య గారి చేతుల మీదుగా అందజేశారు. సోమవారం సాయంత్రం, పాములపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా సమన్వయకర్త చింతా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నల్లమల్ల రవికుమార్, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు. నూజివీడు నియోజకవర్గం పరిధిలో ముంపుకు గురైన 23 గ్రామ పంచాయతీలకు పవన్ కళ్యాణ్ విరాళంగా ఇచ్చిన చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ బర్మా ఫణిబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, నూజివీడు సర్పంచుల సంఘం అధ్యక్షులు కాపా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కైకలూరు పరిధిలో మొత్తం ఆరు గ్రామాలు ముంపుకు గురికాగా సోమవారం స్థానిక శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంపిన చెక్కులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు నల్లగోపుల చలపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జ్ కమ్మిలి విఠల్ రావు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భట్టు లీలా కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి, తాడికొండ, పొన్నూరు నియోజకవర్గాల పరిధిలో ముంపుకు గురైన 21 గ్రామ పంచాయతీలకు పవన్ కళ్యాణ్ పంపిన రూ. లక్ష చొప్పున చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళగిరిలోని సీఎన్ఆర్ బాంక్విట్ హాల్ లో జరిగింది. కూటమికి చెందిన తాడికొండ , పొన్నూరు నియోజకవర్గాల శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గారు. శధూళిపాళ్ల నరేంద్ర చేతుల మీదుగా ఈ చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ మంగళగిరి ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు వడ్రాణం మార్కండేయబాబు, బేతపూడి విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే ఒక జీవితం ఇది చేయి జారిపోనీకు

# మళ్లీ రాని ఈ క్షణాన్ని మన్ను పాలు కానీకు

## నేడు ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం.. సందర్భంగా నేటిదిన పత్రిక సూర్య ప్రత్యేక కథనం







**నేటి దినపత్రిక సూర్య పల్నాడు మెడికల్**

ప్రతి 40 సెకన్లకు ఒకరు... ప్రపంచంలో ఏదో ఒకచోట బలన్మరణానికి పాల్పడుతున్నారు

- కష్టాల్లో కలసిరాని బంధుమిత్ర పరివారమా
- ఒంటరిగా బతకద్దని వెన్నంటే
- పిరికితనమా
- అప్పు బాధ తాళలేక తప్పించుకు తిరగడానికి అంతరాత్మ ఒప్పుకోక ఆత్మహత్య గతి అని అనుకోవటమా
- ధనం పోతే దిగులుపడక మనోబలం పెంచుకోకపోవడమా

చిన్న చిన్న విషయాలకు ఇవాళ ఎందరో ప్రాణాలు తీసుకుంటున్నారు. పనికిరాని అంశాల కోసం నిండు జీవితాన్ని ముగిస్తున్నారు. ఇంట్లో రిమోట్ ఇవ్వలేదని.. అనుకున్నట్లుగా మార్కులు రాలేదని, చదువుకోమని తల్లి మందలించిందని, లవ్ ఎఫైర్ కాస్తా ఎదురుతిరిగిందని.. ఇలా ఏదో ఒక కారణంగా నిత్యం ఎందరో ఆత్మహత్య చేసుకుంటున్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కారం ఉంటుందని తెలిసీ.. దాని గురించి ఆలోచించకుండా క్షణికావేశంలో ఎందరో ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇవాళ ప్రపంచ ఆత్మహత్య నివారణ దినం సందర్భంగా ఆత్మహత్యలను నివారించేందుకు నడుం బిగిద్దాం...

**డాక్టర్ షామా సుల్తానా మాట్లాడుతూ...**



ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) గణాంకాల ప్రకారం, ఏటా 8,00,000 మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయస్సు వారి మరణాలకు రోడ్డు ప్రమాదాల తర్వాత రెండో ప్రధాన కారణం ఆత్మహత్యలే.

**మనసు విరిగితే.. నిజంగా చనిపోతారా?**

డాక్టర్లు నిజమే అంటున్నారు. దీనికి కారణం.. మీ మెదడు. అవును బాధ, భయం, కోపం వంటి భావోద్వేగాలు మనిషి మెదడుపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని తాజా అధ్యయనాలు వెల్లడి చేస్తున్నాయి. మన సుకు చాలా కష్టం కలిగినప్పుడు మెదడు ఎంతో ఒత్తిడికి గురవుతుందని పరిశోధకులు గుర్తించారు. మానసిక ఆరోగ్యం సరిగా లేకపోతే అది ఆయుష్షును క్షీణింప చేస్తుందని గతంలో జరిపిన పరిశోధనలు కూడా వెల్లడి చేశాయి.

**ఆత్మహత్య ఆలోచనలు ఉన్నవారిని ఎలా గుర్తించాలి?**

ఆత్మహత్య గురించి పదేపదే మాట్లాడుతుండటం, తనకు తాను హాని కలిగించుకునేందుకు ప్రయత్నించడం, తీవ్ర ఒత్తిడితో చికాకు పడుతుండటం, ఒంటరి తనాన్ని ఇష్టపడటం, నిరాశా నిస్పృహలు, ప్రతి విషయం గురించీ ప్రతికూలంగా ఆలోచించటం, నిద్రపోకుండా ఉండటం, చేసే ప్రతి పనిపట్లా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటం, ఎవరితోనూ మాట్లాడకుండా ఉండటం.. ఇలాంటి మార్పులు ఒక వ్యక్తిలో కనిపిస్తే, అతను / ఆమె ఆత్మహత్య గురించి ఆలోచనలు చేస్తుండొచ్చని భావించాలి. ఆత్మహత్యలకు, మానసిక రుగ్మతలకు మధ్య సంబంధం ఎక్కువగా ఉంది. ముఖ్యంగా జీవితం పట్ల నిరాశ, విరక్తి, మద్యపానం లాంటివి బలన్మరణాలకు ఎక్కువగా దారితీస్తున్నాయి. జీవితంలో ఒత్తిళ్లు, ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, సంబంధాల విచ్ఛిన్నం, దీర్ఘకాలిక మానసిక ఒత్తిళ్లు, తీవ్ర అనారోగ్యం లాంటి పరిస్థితుల్లో చాలా మంది ప్రాణాలను తీసుకుంటున్నారు. తెలీని శక్తులేవో తమను దెబ్బకొట్టాయన్న నిస్సహాయత చిన్ని మనసులను కుంగదీస్తాయి. ఒత్తిడి వాతావరణం ప్రమాదకరంగా పరిణమిస్తుంది. నిస్సహాయత ప్రమాదరకమైనది, రైతుకైనా, చేనేత కార్మికుడికైనా, విద్యార్థికైనా కూడా ఎవ్వరూ నిస్సహాయులు కారు, వారి బాధలు వినేందుకు పరిష్కారాలు చూపేందుకు యంత్రాగంలో వెసులుబాటు ఉంది అనే భరోసా ఉండాలి. అదిక్కడ మిస్ అయ్యింది. యంత్రాంగం చాలా ఆలస్యంగా మేల్కొన్నది.

**డాక్టర్ సత్యనారాయణ పరిటాల మాట్లాడుతూ...**



ఒకరు ఆత్మహత్య చేసుకుంటే, ఆ ప్రభావం వారి పిల్లలు, తల్లిదం డ్రులు, జీవిత భాగస్వాములు, స్నేహి తులు, సహచరులపై పడు తోంది. ఎంతో మంది పిల్లలు అనాథలవు తున్నారు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. మార్కెట్ పోటీలో తిలాపాపం తలా పిడికెడు. విద్య కెరీర్‌కు పర్యాయపదంగా మారిపోయాక మార్కులు పరమ ప్రమాణాలు గా మారాక దాని ప్రతిఫలనం అన్నివైపులా ఉంటుంది. పరుగుపందెంలో తల్లిదండ్రుల తిప్పలు తల్లిదండ్రు లవి. మార్కెట్ పోటీలో తమదే మెరుగైన దుకాణం అని చాటుకునే కార్పోరేట్ల వ్యూహాలు కార్పోరేట్ వారివి.

## ముంపు గ్రామాలకు 10 లక్షల సహాయాన్ని ప్రకటించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన సొంత 40 లక్షల నిధులను పెదకూరపాడు నియోజకవర్గంలోని ముంపు గ్రామాలకు ప్రకటించగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేతుల మీదగా ఆ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయితీల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తాం అన్నారు. పంచాయితీ సర్పంచ్‌లు, సెక్రటరీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పదిరోజులుగా వరద కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని 400 పంచాయితీలకు లక్ష రూపాయల చొప్పున 4 కోట్ల రూపాయల సొంత నిధులను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇవ్వడం సంతోషదాయకం అన్నారు. పవన్ కళ్యాణ్ స్పూర్తితో దాతలు ఎవరి గ్రామాలను వారు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గత పదిరోజులుగా ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులకు సహాయాన్ని అందించేందుకు ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉండి అధికారులను సమన్వయం చేస్తూ సహాయ కార్యక్రమాలు ప్రజలకు అందేలా కృషి చేయటం ఆయన ఘనతకు నిదర్శనం అన్నారు. వరదల కారణంగా నియోజకవర్గంలోని ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని, వారికి సహాయం అందించేందుకు 24 గంటలు శ్రమించామని తెలిపారు. అధికారులు,పార్టీ శ్రేణులు బాధితులకు సహాయం చేయడంలో పూర్తి సహకారం అందించటం అభినందనీయమన్నారు. బాధితులకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా క్షణాల్లో స్పందించి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని సూచించారు. పవన్ కళ్యాణ్ పంచాయితీలకు అందించిన లక్ష రూపాయలు ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ ఇన్చార్జి రామకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు ఆ లోకం సుధాకర్, నియోజకవర్గ తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గడ్డం పాల్ విజయ్ కుమార్ నియామకం



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైయస్ షర్మిలా రెడ్డి కి సీనియర్ ఓ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు గడ్డం పాల్ విజయ కుమార్ సోమవారం ధన్యవాదాలు తెలిపారు. మూడు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్ పార్టీకీ తాను అంకిత భావంతో సేవలు అందించానని, కాంగ్రెస్ పార్టీ ప్రాభవం కోల్పోయిన తర్వాత కూడా పార్టీకి సేవలందించిన తనకు అనేక చేదు అనుభవాలు ఎదురయ్యాయి అని తెలిపారు. ఏపీసీసీ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిలా తన నాయకత్వంలో పిసిసి ప్రధాన కార్యదర్శులుగా పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో వెనుకబడ్డ కొంతమంది నాలాంటి సీనియర్ కార్యకర్తలకు అవకాశం ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## గుండెపోటుతో రైతు మృతి



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** మండలంలోని దాట్లవారిపాలెం కు చెందిన రైతు మారెళ్ళ నాగిరెడ్డి (55) గుండెపోటుతో సోమవారం ఉదయం మృతి చెందాడు. పొలం పనుల నిమిత్తం ఉదయాన్నే పొలానికి వెళ్ళగా హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. గమనించిన కుటుంబసభ్యులు ఆసుపత్రి కి తీసుకెళ్తుండగా మార్గ మధ్యంలో మృతి చెందినట్లుగా డాక్టర్లు తెలిపారు. మృతునికి భార్య కొడుకు ఉన్నాడు. హఠాత్తు మరణంతో తమకు పెద్ద దిక్కును కోల్పోయామని కుటుంబసభ్యులు బోరున విలపిస్తున్నారు.

## వరద బాధితులకు మీకోసం ఫౌండేషన్ ఆహార పంపిణీ




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** భారీ వర్షాలు, వరదల కారణంగా బుడమేరు కాలువ పొంగి విజయవాడలోని చాలా ప్రాంతాలు నీట మునిగిపోయాయి. ప్రజలు భయాందోళనకు గురయ్యారు.ఆహారం,మంచి నీరు లభించక నరకం చూశారు.ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి బాధ్యతలకు అండగా ఉంటున్నారు. తాజాగా మీకోసం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని పాయకాపురం, వాంబే కాలనీ వరద బాధితులకు ఆహార పంపిణీ చేశారు. వారికి మేమున్నాం అంటూ ధైర్యం చెప్పారు. తన వంతు సాయంగా మానవత్వంతో సాయం చేసేందుకు ముందుకు వచ్చిన ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు సునీల్ కుమార్, సుధీర్, ట్రెజరర్ డేవిడ్ అరుణ్ కుమార్ లను అందరూ అభినందించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఎఫ్ జి ఏ జి చర్చ్, సత్తెనపల్లి పాస్టర్స్ కి, చర్చి యూత్ కి, మా స్నేహితులకు. మీకోసం ఫౌండేషన్ తరుపున ధన్యవాదాలు తెలిపారు.

## వాడ వాడలా వినాయక చవితి వేడుకలు



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలో వినాయక చవితి పండగను పురస్కరించుకొని మండలంలోని తురకపాలెం తప్ప అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మూడో రోజు కొన్ని వినాయకుని విగ్రహాలను నిమజ్జనా కార్యక్రమానికి ఊరేగింపు చేసి కృష్ణా నదిలో నిమజ్జనా కార్యక్రమం తీసుకెళ్లారు. గంగిరెడ్డిపాలెం గ్రామంలో కే.కే చిల్లీస్ మిర్చి యార్డులో చిట్టిప్రోలు నరసింహారావు (సిహెచ్.ఎన్.ఆర్) ఆధ్వర్యంలో వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తొలి పూజను వినాయకునికి పూజా కార్యక్రమం నిర్వహించుకుంటారు. చిట్టిపోలు నరసింహారావు మాట్లాడుతూ శ్రీ గౌరీ శంకర్ కోల్డ్ స్టోరేజీ నడికుడి, శ్రీ లక్ష్మి సరస్వతి కోల్డ్ స్టోరేజీ గురజాల, మిర్చి యాడ్ లు వినాయకుని పూజతో అభివృద్ధి చెందాలని ఆయన వినాయకుని కోరుకున్నారు. కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు ఫలహారం అందజేశారు. ప్రతి గ్రామంలో కార్యక్రమాల్లో గ్రామస్తులు వారి వారి కోడలు ఏర్పాటు చేసిన వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులకు ఉచిత ప్రయాణం కల్పించాలి : మహంకాళి సుబ్బారావు



**వినుకొండ, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు, మండల కేంద్రాలకు వచ్చి ఇంటర్మీడియట్, డిగ్రీ చదువుకునే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని ఏఐటీవిఎస్ఓ రాష్ట్ర కన్వీనర్ మహంకాళి సుబ్బారావు ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఒకటి నుండి పదవ తరగతి వరకు చదువుకునే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు పల్లె వెలుగు బస్సుల్లో ఉచితంగా ఆస్తులు ఇచ్చి ప్రయాణం చేస్తున్నారని, ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యార్థులు కూడా గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ, మండల కేంద్రాలకు వచ్చి చదువుకుంటున్నారు. వీళ్ళ కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రస్తుతం విద్యార్థులు నెలవారి డబ్బులు చెల్లించి ప్రయాణం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు డబ్బులు లేక ఇబ్బంది పడుతుంటే కళాశాల అధ్యాపకుల సహకారంతో కొంతమంది విద్యార్థులకు వారు డబ్బులు చెల్లించి పాసులు ఇప్పిస్తున్నారు. కావున ప్రభుత్వం ఇంటర్మీడియట్, డిగ్రీ చదివే విద్యార్థులకు పల్లె వెలుగు బస్సులలో ఉచితంగా పాసులు ఇప్పించి ప్రయాణం కల్పించే విధంగా ఆదేశాలు ప్రభుత్వ ఇవ్వాలని వారి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వ అధికారులను కలిసి విజ్ఞప్తి చేయనట్లు తెలిపారు.

## వైభవంగా గణపతి నవరాత్రులు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు మండల పరిధిలోని 20 గ్రామాలలో భక్తులు మూడవరోజు భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులు నిర్వహించుకున్నారు. మండల పరిధిలోని 75 త్యాళ్లూరు లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో వేద పండితులు తూములూరి శేషాపతి శర్మ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతికి పంచామృత అభిషేకాలు హెూమాలు నిర్వహించి అమరావతిలో కృష్ణా నదికి డప్పు వాద్యాలు మంగళ వాయిద్యాలతో నిమజ్జనానికి తరలి వెళ్లారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు చొరవతో దశాబ్దాల సమస్యకు పరిష్కారం



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** అస్తవ్యస్తంగా ఉన్న సర్వే నంబర్లు,అడ్డగోలుగా తయారైన అగ్రహారం భూముల సమస్యకు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు శాశ్వత పరిష్కారం చూపారు.నరసరావుపేట నియోజకవర్గంలోని లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్య పరిష్కారమే లక్ష్యంగా త్రికోటేశ్వర రైతు సంఘం కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకి ప్రజలు, రైతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వ్యవసాయ భూములు, ప్రైవేట్ భూములు ఏవైనా సర్వే కొలతలు, పట్టాల్లో పేర్ల మార్పు లాంటి సమస్యలు ఉంటే ఒకటో సచివాలయంలోని కార్యాలయంలో పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం ప్రజల భూముల్ని లాక్కోడానికి కుట్రలు చేసిందని కానీ.. కూటమి ప్రభుత్వానికి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం అన్నారు. అందుకే ఈ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యేరువా బాలమోహనరెడ్డి, కామిరెడ్డి సుధాకర్ రెడ్డి, గంగుల పెద్దిరెడ్డి,పొన్నపాటి వీరారెడ్డి, యన్నం రవీంద్రారెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పొన్నపాటి ఈశ్వర్ రెడ్డి, యాదల మహానంది రెడ్డి, మండాది ప్రభుదాస్, మిరియాల ఏడుకొండలు, చిరంజీవి రెడ్డి, యన్నం లక్ష్మారెడ్డి, ఉడతా రాఘవ మరియు లింగంగుంట్ల ప్రజలు, కార్యకర్తలు, నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సరిహద్దుల్లో సైనికుల త్యాగాలతోనే నిశ్చింతగా ఉండగలుగుతున్నాం

### వినుకొండలో జవాన్ల సైకిల్ యాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే జీవీ దంపతులు, మక్కెన టెరిటోరియల్ ఆర్మీ సేవలు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా జవాన్ల సైకిల్ యాత్ర





**వినుకొండ, మేజర్ న్యూస్ :** సరిహద్దుల్లో లక్షలమంది సైనికుల త్యాగాల ఫలితంగానే ఇక్కడ ప్రజలంతా గుండెలపై చేయి వేసుకుని నిశ్చింతగా ఉండగలుగుతున్నారని, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అందుకే జై జావాన్ అంటూ నినదిస్తూ వారికి అత్యున్నత గౌరవం ఇస్తోన్న దేశం కూడా మనదేనంటూ సైన్యం సేవలను ఘనంగా కొనియాడారు. దేశంలో టెరిటోరియల్ ఆర్మీ సేవలకు 75 వసంతాల సందర్భంగా 30 మంది జవాన్లతో జులై 30న జమ్మూకశ్మీర్ సియాచిన్ లోని గ్లేసియర్ బేస్ క్యాంపు నుంచి మొదలై అండమాన్ నికోబార్ దీవుల్లోని ఇందిరా పాయింట్ వరకు నిర్వహిస్తున్న సైకిల్ యాత్ర ఆదివారం వినుకొండ పట్టణానికి చేరుకుంది. ఈ క్రమంలో సోమవారం వినుకొండలో జవాన్లు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక కారంపూడి రోడ్డులోని ఎన్నెస్పీ కాల్వ వద్ద జవాన్ల సైకిల్ యాత్రను జెండా ఊపి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, లీలావతి దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ యాత్రలో పాల్గొన్న జవాన్లను ఎమ్మెల్యే జీవీ దంపతులు అభినందించారు. బస్టాండ్, స్తూపం సెంటర్ మీదుగా లయోల పాఠశాల వరకు ర్యాలీ సాగింది. జవాన్లతో పాటు సైకిల్ తొక్కి జీవీ ఆంజనేయులు ఉత్సాహపరిచారు. పట్టణంలో సాగిన యాత్రలో పెద్దఎత్తున విద్యార్థులు, యువత, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. యాత్రలో భాగంగా బృందం సభ్యులు లయోల పాఠశాలలో విద్యార్థులు, యువతతో ముఖాముఖి నిర్వహించారు. యాత్ర మార్గమధ్యలో వివిధ ప్రాంతాల్లో సుమారు 40 వేలమందికిపైగా మాజీ సైనికోద్యోగులు, వీర సైనికుల సతీమణులతో పాటు వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, యువతతో సమావేశం అవుతున్నారు. ఈ సందర్భంగా ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడారు. భారతదేశ రక్షణ రంగంలో విశేష సేవలు అందిస్తూ 75ఏళ్ల వజ్రోత్సవ సందర్భానికి చేరువైన టెరిటోరియల్ సైన్యానికి మనస్ఫూర్తిగా శభాకాంక్షలు, శుభాభినందనలు తెలిపారు. 5,500 కిలో మీటర్ల సైకిల్ యాత్ర చేపట్టిన సైనిక బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. దేశానికి భద్రత కల్పిస్తూ రక్షణలో భాగం పంచుకుంటూ నిత్యం దేశాన్ని కాపాడుతున్న సైనికుల సేవలు ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. ఈరోజు మనందరం సంతోషంగా ఉన్నామన్నా, దేశం అభివృద్ధిలో ముందుకెళ్తుందన్నా, శత్రు దేశాలు, ఉగ్రవాదుల నుంచి దేశాన్ని కాపాడుతున్న సైనికుల సేవలను ఎప్పటికీ మరిచిపోలేమన్నారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ యాత్ర యువతలో స్ఫూర్తి నింపుతుందన్నారు. దేశ భద్రతలో మనం కూడా భాగస్వామ్యం కావాలని, విపత్తులు వచ్చినప్పుడు ఒకచెయ్యి వేసి ఆదుకోవాలనే సేవా భావాన్ని, స్ఫూర్తిని నింపుతుందన్నారు. 1949లో ప్రారంభం నుంచి నేటి వరకు దేశం ప్రతి ఆపద, ఆపత్కాలంలో టెరిటోరియల్ ఆర్మీ సేవలు అసమాన్యవైనవి, అమూల్యమైనవని కొనియాడారు. దేశంలో ఎక్కడా విపత్తులు తలెత్తిన ముందుండి సేవలు అందిస్తున్నారన్నారు. ఇటీవల వయనాడ్ వరదల నుంచి విజయవాడ వరదల్లో సహాయ చర్యల వరకు వారి సేవలను మనం చూశామన్నారు. బుడమేరు గండ్లు పూడ్చడంలో కూడా మద్రాస్ టెరిటోరియల్ ఆర్మీ మనకు సహాయంగా నిలిచిందని, అందుకు వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. దేశ రక్షణతో పాటు విపత్తు సమయాల్లో స్వచ్ఛందంగా సేవలు అందించేలా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు టెరిటోరియల్ ఆర్మీ దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ యాత్ర వినుకొండకు రావడం సంతోషం అన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈరోజు భారతదేశం సురక్షితంగా ఉందంటే దానికి కారణం ఆర్మీ అని కొనియాడారు. అందులో భాగమైన టెరిటోరియల్ ఆర్మీ కూడా యుద్ధ సమయాల్లో గానీ విపత్తు సమయాల్లో అనేక సేవలు అందిస్తుందన్నారు. ఆర్మీ అందిస్తున్న సేవలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వినుకొండలో ఈ యాత్రను నిర్వహించిన జవాన్ల బృందాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర బృందానికి నేతృత్వం వహిస్తోన్న మేజర్ రావత్ మాట్లాడుతూ లద్దాక్ మంచుకొండలు, ఎడారి ప్రాంతాలు సహా ఎన్నో దాటుకుంటూ ఈ సాహసభరితమైన యాత్ర సాగిస్తున్నామని తెలిపారు. తమ బృందాన్ని ఆహ్వానించడానికి పెద్ద ఎత్తున వచ్చిన ప్రజలు, చిన్నారులు, ఎమ్మెల్యే జీవీ కి కృతజ్ఞతలు తెలిపారు. తమ యాత్ర పొడవుతా ఇక్కడి ఆతిథ్య జ్ఞాపకాలను గుర్తు పెట్టుకుంటాం అన్నారు. వినుకొండ పట్టణప్రజలు, ఎమ్మెల్యే జీవీ సహృదయత తమను ఎంతో కదలించిందని అన్నారు. వినుకొండ ప్రజల ప్రేమాభిమా నాలతో తమ మనస్సులు నిండిపోయాయన్నారు. ఆర్మీ జవాన్లు మాజ్ రావాత్, మజ్ అభ్జీత్,మొత్తం 46 మంది ఆర్మీ జవాన్లు మరియు ఎంఈఓ జప్రూలాఖా, జనసేన్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కొణిజేటి నాగ శ్రీను రాయల్, ఎక్స్ ఆర్మీ జవాన్ బొల్లేపల్లి వెంకటరావు, బిజెపి నాయకులు మేడా రమేష్,గీతాంజలి విద్యాసంస్థల డైరెక్టర్ ఎండ్లూరి లక్ష్మణ్ కిషోర్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయిబి ఖాన్, లగడపాటి వెంకటరావు, పెమ్మసాని నాగేశ్వర రావు, వాసిరెడ్డి లింగ మూర్తి,రొడ్డా వీరాంజనేయ రెడ్డి, సొదగర్ జానీ భాష, గద్దే వీరా మస్తాన్ రావు, యరమాసు కోటేశ్వరరావు,పలు ప్రైవేట్ స్కూలు విద్యాసంస్థల డైరెక్టర్లు, పిటి మాస్టారులు, గాలి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# విజయవాడలో సాధారణ పరిస్థితులు వచ్చే వరకు విశ్రమించేది లేదు

### వరద బాధితులకు అందుతున్న సాయాన్ని చంద్రబాబుకు వివరించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి





**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ముంపు బారిన పడిన విజయవాడ నగరంలో తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ విభాగాల అధికారులెవరూ విశ్రమించరాదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని సోమవారంతెలిపారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనే మాట్లాడుతూ వరద సహాయక ర్యలను యజ్ఞంలా భావించి, ప్రతిబాధితుడికి సాధ్యమైనంత సాయం అందించాలని ఆయన సూచించారన్నారు. విజయవాడ 45వ డివిజన్‌లోని కబేళా సెంటర్‌లో సీఎం చంద్రబాబు పర్యటించారు. పరిస్థితిని పర్యవేక్షించేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్ర బాబుకు వారం రోజులుగా అక్కడే సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్న ప్రత్తిపాటి బాధితులకు అందుతున్న సాయాన్ని వివరించారు. ఈ సందర్భంగా కబేళా సెంటర్‌లో నిత్యావసరాల పంపిణీని సీఎం చంద్రబాబు పరిశీలించారు. వస్తువులన్నీ సరిగా అందుతున్నాయా లేదా అని ప్రజలను ఆరా తీశారు. వరద బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటికి సూచించారు. వరద బాధితులకు అవసరమైన వాటి గురించి ఎప్పటి కప్పుడు తనకు సమాచారం ఇస్తూ సత్వరమే పరిష్కరిస్తున్నారని ప్రత్తిపాటిని అభినందించారు. ప్రజల కష్టాలు తీర్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నామని చంద్రబాబు చెప్పారు. మంత్రులు, అధికారులు బురదలోనే పనిచేస్తున్నారని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బుడమేరు గట్లను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. అనంతరం 45వ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య పనులను ప్రత్తిపాటి పర్యవేక్షించారు. కాల్వల్లో మురుగు, రోడ్లపై చెత్తను తొలగించాలని కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు.

# అధైర్య పడొద్దు అండగా ఉంటాం

**వరదతో వచ్చిన ఆందోళనలు తొలగిస్తాం**
**ఇబ్రహీంపట్నంలో వరద బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** వరదలతో జనజీవనం అస్తవ్యస్తమైందనీ.. కానీ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపడంలో కూటమి ప్రభుత్వం చిత్తుద్ధితో పని చేస్తోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఇబ్రహీంపట్నం మండలం గుంటుపల్లి గ్రామంలో నిత్యావసర రేషన్ సరుకుల పంపిణీలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ పాలనలో భాగస్వాములు కావాలని సూచించారు. వరదల్లో ప్రజలు చాలా నష్టపోయారని, ప్రతి ఒక్కరూ బాధలో ఉన్నారని అన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసా ఇచ్చేలా ఉద్యోగులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. బాధితుల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి సరుకుల కిట్లు అందించారు.



ఎలాంటి భయం వద్దని భరోసా ఇచ్చారు. ఎమైన ఇబ్బందులు ఉంటే చెప్పాలని, వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు.

# కుట్రలు చేసినవారిని ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** ప్రకాశం బ్యారేజీ పై కుట్రలో చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలకూడదని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 13.08 లక్షల ఎకరాలకు సాగునీరు, ఎంతోమందికి తాగు నీటిని అందించే వరప్రదాయిని లాంటి ప్రకాశం బ్యారేజీపై కుట్రలు చేసిన వాళ్లు ఎవరైనా, ఎంత టి స్థాయిలో వదిలిపెట్టకూడదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఒకవైపు వరద గుప్పిట చిక్కుకున్న విజయవాడ నగరాన్ని ఎలా కాపాడాలా అని ప్రభుత్వం ఆలోచిస్తుంటే, గేట్లు కూల్చాలని ప్రయత్నించిన వారి మనస్తత్వాల గురించి ఆలోచిస్తేనే ఆందోళనగా అనిపిస్తోందన్నారు. ప్రమాదం తప్పింది కాబట్టి సరిపోయింది గానీ, లేదంటే ఆ ప్రమాదాన్ని కూడా రాజకీయం చేసి ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టాలన్నదే వారి ఉద్దేశంగా కనిపిస్తోందన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముంపు



ప్రాంతాల్లో మంత్రి అచ్చెన్నాయుడుతో కలసి సోమవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యటించారు. బాధితుల దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 45వ డివిజన్ పరిధిలోని సితార కూడలి, కబేళా సెంటర్, జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో ప్రస్తుత పరిస్థితులు పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వరద బాధితులకు పూర్తిస్థాయిలో ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి బాధిత కుటుంబానికి నిత్యావసర సరకులు అందేలా చూడాలన్నారు. బాధితులకు పంపిణీ చేస్తున్న నిత్యావసర సరకుల నాణ్యత పరిశీలించారు. రామరాజ్యం నగర్, చనుమోలు వెంకట్రావు వంతెన వద్ద పూడికతీత పనులను పరిశీలించారు. వరద నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపించేందుకు చేపట్టాల్సిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టిన బోట్లలో మూడు ఒకరివే కావడం, వారంతా వైకాపా పెద్దల అనుచరులు, సన్నిహితులు కావడం కాకతాళీయం అనుకోలేమన్నారు. ప్రమాద తీవ్రతను గమనించిన క్రిమిన ల్ కేసులు పెట్టడం మంచిదైందని, పూర్తి నిజానిజాలు నిగ్గ తేల్చాలన్నారు. విపత్తు సమయంలో అసలు ఇలాంటి ఆలోచనలు వారికి ఎలా వచ్చాయో అర్థం కావడం లేదని, ఇకపై ఇలాంటి శక్తుల పై అన్ని విభాగాల అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఏదో ఒకటి చేసి సమాజంలో అలజడి, అశాంతి, భయాందోళనలు రేకెత్తించి రాజకీయ లబ్ది పొందాలని చూసే వారి పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

# బండ్లమోటు గనిని తిరిగి ప్రారంభించాలి : ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం బండ్ల మోటు వద్ద మూసి వేయబడివున్న హిందుస్థాన్ జింక్ సీసపు గని కర్మాగారాన్ని తిరిగి పునః ప్రారంభించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. వినుకొండ పట్టణంలోని సిపిఐ కార్యాలయం నందు సోమవారం సిపిఐ వినుకొండ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో మారుతి మాట్లాడుతూ వేలాదిమంది నిరుద్యోగులకు తిరిగి ఉద్యోగ వసతులు కల్పించ గలిగినటువంటి బండ్లమోటు జింక్ సీసపు కర్మాగారాన్ని తిరిగి పునః ప్రారంభించాలని వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పూర్తిస్థాయిలో సహకరించి కేంద్ర పెద్దలతో మాట్లాడి కర్మాగారం ప్రారంభించగలరని ఆయనను కోరారు. అనంతరం అఖిలపక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జీ.వీ. ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జున రావులు మాట్లాడుతూ నియోజక వర్గంలో వేలాదిమందికి ఉద్యోగ వసతులు కల్పించే సీసపు గని తిరిగి ప్రారంభించ వలసిన ఆవశ్యకత ఉన్నదని అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మాట్లాడి ఎంపీలను కలుపుకొని కేంద్ర మంత్రులతో మాట్లాడి తప్పకుండా గని పునః ప్రారంభించడానికి తన వంతు కృషి చేస్తానని అఖిలపక్ష సమావేశంలో హామీ ఇచ్చారు. అలాగే బండ్లమోటు గనిలో పనిచేసిన పూర్వపు ఏఐటీయూసీ




నాయకులు కామ్రేడ్ యం. హెచ్. ప్రసాద్, జయ రావు తదితరులు మాట్లాడుతూ బండ్లమోటు సీసపు గని మూసివేయబడిన నాటికే అప్పటికే 15 లక్షల టన్నుల సీసాన్ని ఉత్పత్తి చేసి ఉన్నదని గతంలో సీసం టన్ను 50వేల రూపాయలు ఉండగా ప్రస్తుతం దాని ధర టన్ను ఒక లక్ష 50 వేలకు పెరిగిందని దీనివల్ల ప్రభుత్వానికి మంచి ఆదాయంతో పాటు అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ వసతులు కలుగుతా యన్నారు. 2000 సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ విధానాల ఫలితంగా సీసపు గనిలో నష్టాలను చూపించి మూసివేయడం జరిగిందని ఆయన అన్నారు. గని మూసివేసిన సమయంలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిస్టు పార్టీలు ప్రజా సంఘాలను కలుపుకొని అనేక పోరాటాలు ఉద్యమాలు చేశామన్నారు. బండ్లమోటు జింక్ కర్మాగారం పరిస్థితులన్నీ పూర్తి అవగాహనతో మాకు తెలుసునని దానిని పునః ప్రారంభిస్తే ఖచ్చితంగా లాభాల బాటలో నడుస్తుందని తప్పనిసరిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి గని ని ప్రారంభించి మండలంలోని నిరుద్యోగులకు ఉద్యోగ వసతులు కల్పించవలసినదిగా వారు కోరారు. గతంలో కూడా అనేకమార్లు స్థానిక (సిపిఐ) భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులను ఏఐటీయూసీ నాయకులను రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం దృష్టికి తీసుకొచ్చామని కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల వల్ల దానిని పట్టించుకోలేదని ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం అయినా కల్పించుకొని వెంటనే హిందుస్థాన్ జింక్ పరిశ్రమను ప్రారంభించడానికి తగిన కృషి చేయవలసిందిగా ఆయన కోరారు. సిపిఐ బొల్లాపల్లి మండల కార్యదర్శి పిన్నేబోయిన వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, సిపిఎం నాయకులు హనుమంత రెడ్డి బొంకూరి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షులు ఆయూబ్ ఖాన్, పత్తి పూర్ణ, ప్రజా సంఘాల నాయకులు విజయ్, ఆర్కే నాయుడు, ఆర్. వందనం, షేక్ కిషోర్, ఎస్. సాంబయ్య, షేక్ మస్తాన్, కె. మల్లికార్జున,ఆర్టీసీ యూనియన్ నాయకులు సంజీవరావు, హబీబ్ భాషా, మాలపాడు బండ్ల మోటు పూర్వపు ఉద్యోగ సంఘాల నాయకులు అచ్చుటి ప్రజలు బండ్లమోటు సీసపు గని ని ప్రారంభించవలసిన ఆవశ్యకతను తెలియజేశారు. కార్యక్రమంలో బొల్లపల్లి మండల గ్రామాల ప్రజలు అఖిలపక్ష నాయకులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు




**వినుకొండ, మేజర్ న్యూస్ :** ప్రథమ చికిత్సపై అవగాహన సదస్సు"యువజన సర్వీసుల శాఖ "స్టెప్" కమిషనర్ యువజన సర్వీసుల శాఖ విజయవాడ వారి ఆదేశాల మేరకు, వై హరి హరినాథ్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి యువజన సర్వీసుల శాఖ స్టెప్ వారి సూచనల మేరకు సోమవారం ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవమును ఘనంగా నిర్వహించా హెచ్ ఎస్ జి స్కౌట్స్ అండ్ గైడ్స్ వారితో సంయుక్తముగా వినుకొండ గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూజెండ్ల రోడ్డు వినుకొండ నందు కే శ్రీనివాసరావు ప్రిన్సిపాల్ వారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అబ్దుల్ రజాక్ ఎండి సూపర్నెంట్ గవర్నమెంట్ హాస్పిటల్ వినుకొండ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రథమ చికిత్స పద్ధతులను తెలుసుకోవాలని తద్వారా ప్రమాద సమయాలలో, అత్యవసర పరిస్థితులలో రక్షణ సహాయం అందించడం ద్వారా ప్రాణాలను రక్షించడంలో కీలకమైన దిగా తెలియజేసారు. కార్యక్రమంలో బి ఆర్ కె కిషోర్ బెహరా, ఆర్ ఆర్ సి కోఆర్డినేటర్ బి.రాధిక, మేనేజర్ యువజన సర్వీసుల శాఖ స్టెప్ ఉమ్మడి గుంటూరు జిల్లా డి.చెన్నారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి ఫణీంద్ర. కోటేశ్వరరావు కోఆర్డినేటర్ జి స్వర్ణలత ఉమ్మడి గుంటూరు జిల్లా యూత్ ఇన్చార్జి కెప్టెన్స్ బి ఝాన్సీ రాణి, ఎన్ నర్మద వైద్యశాల సిబ్బంది అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాగులూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** మాతా, శిశు సంరక్షణకు మాగులూరి ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని సత్తనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పెదకూరపాడు సత్తెనపల్లి నియోజకవర్గాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం గర్భవతులకు బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూసత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల్లో విద్యా, వైద్యం, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు మాగులూరి భాను ఎన్ఆర్ఐగా ముందుకు రావడం శుభ పరిణామం అన్నారు. మాగులూరి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించాలని, వారిని ఆదర్శంగా తీసుకొని మరిన్ని స్వచ్ఛంద సంస్థల ముందుకు వచ్చి ప్రజాసేవలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాగులూరి ఫౌండేషన్ సభ్యులు, ఆయా ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు, గర్భవతులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాల అభివృద్ధికి 40 లక్షలు చెక్కులు పంపిణీ



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** పెదకూరపాడు నియోజకవర్గ వ్యాప్తంగా ముంపు గ్రామాలుగా 40 గుర్తించి ఒక్కో గ్రామ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు గ్రామానికి లక్ష రూపాయల చొప్పున 40 గ్రామాలకు 40 లక్షల రూపాయలు జనసేన నేత ఉప ముఖ్యమంత్రి గుణదల పవన్ కళ్యాణ్ సొంత నిధులను విడుదల చేయగా జిల్లా జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరావు చేతుల మీదుగా సోమవారం గ్రామాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని గ్రామాల వారీగా సర్పంచ్లకు సెక్రటరీలకు లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు వెంకి రెడ్డికి గోపిరెడ్డి నివాళి



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల గ్రామంలో మృతి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు పల్లెల మల్లికార్జున్ రెడ్డి గారి తండ్రి పల్లెల వెంకి రెడ్డి గారి మృతదేహాన్ని నరసరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి, నివాళులర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రొంపిచర్ల మండల వైఎస్ఆర్సిపి నాయకులు కురుకుంట్ల శ్రీనివాస్ రెడ్డి, పి.వెంకట్రావు, రొంపిచర్ల మాజీ సర్పంచ్ గెల్లి కోటిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పచ్చవ రవి, వైఎస్ఆర్సిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పడాల శివారెడ్డి, చీమల శ్రీనివాస్ రెడ్డి తదితర నేతలు పాల్గొని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ఆర్.టి.ఐ రాష్ట్ర అధ్యక్షురాలిగా తమటం కల్పలతా రెడ్డి



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** సమాచార హక్కు ఆర్.టి.ఐ రాష్ట్ర అధ్యక్షురాలుగా ఎంపికైన మా ప్రియతమ నాయకురాలు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ తమటం కల్పలతా రెడ్డి ఎంపికైనందుకు జిల్లా పీఆర్టీ అధ్యక్షులు కాసు నాగభూషణ్ రెడ్డి ఉపాధ్యాయులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తు, తనదైన శైలిలో కృషి చేస్తున్న మేడం మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించి ప్రజాసేవ చేయాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉపాధ్యాయుడు కెవి రమణ రామకృష్ణారెడ్డి తదితరులున్నారు.

## ప్రత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** ప్రత్తి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు ఎం వెంకట రాములు,లామ్ ఫార్మ్ శాస్త్రవేత్త పి.అమర జ్యోతి అన్నారు. సోమవారం పెద్దకూరపాడు లోని ప్రత్తి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్తి పొలాలలో నీరు నిలవ లేకుండా చూడాలన్నారు. అనంతరం ఒక లీటర్ నీటికి 13 0 45 ను 10 గ్రాములు లేదా 19 19 19 యూరియా 20 గ్రాములు చొప్పున పిచికారి చేయాలన్నారు. బూస్టర్‌డోస్‌గా ఎకరానికి 30 కేజీలు యూరియా, 10 కేజీల పొటాష్ చల్లుకోవాలన్నారు. వేరు కుళ్ళుడు వ్యాప్తి చెందకుండా కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి ప్రత్తి వేరు మొదళ్లలో పోయాలన్నారు.కుళ్ళిన మిగిలిన చెట్లకు కూడా ఈ నీటిని పోయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని శాంతి, హసన్ బాజీ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి ఔదార్యం



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** తాము చదువు కున్న పాఠశాలకు తమ వంతు సాయం చేయాలనే సదుద్దేశంతో మండలంలోని సీతారామపురం పాఠశాలకు (2001-06) చెందిన పూర్వవిద్యార్థి తుపాకుల వీరభద్రారెడ్డి 20,000 రూపాయల విలువైన నూతన కంప్యూటరుతో పాటు సౌండ్ స్పీకర్స్ అందజేశారు. ఈ సందర్భంగా వీరభద్రా రెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టలా కామేశ్వరరావు శర్మ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. వీర భద్రా రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు పాఠశాలకు ఎంతో సహకరిస్తున్నారని, కంప్యూటర్ సౌకర్యం ద్వారా విద్యార్థులకు అదనపు విజ్ఞానం సమకూర్చాలని తాను భావించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓబయ్య కాలనీలో పౌష్టికాహార మాసోత్సవాలు




**వినుకొండ మేజర్ న్యూస్ :** ప్రాజెక్టు పరిధిలోని ఏ సెక్టార్ లో గల ఓబయా కాలనీ అంగనవాడి సెంటర్ నందు పౌష్టికాహారం మాసోత్వాల కార్యక్ర మం నిర్వహించారు. పౌష్టికాహార మాసోత్స వంలో భాగంగా సిడిపిఓ ఎం అనురాధ మాట్లాడుతూ పౌష్టికా హారంతో రక్తహీనత నివారించవచ్చు అందుకే ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు ప్రభుత్వం పౌష్టికాహారం పంపిణీ చేయుచున్నాము దీనివల్ల రక్తహీనతను తగ్గించడానికి మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కృషి చేస్తుందని పౌష్టికాహారం ప్రయోజనాలు పుట్టబోయే బిడ్డల కోసం అని తెలియజేశారు చిరుధాన్యాలు వాడకం అత్యవసరమని తెలిపారు బిడ్డకు ఆరు నెలలు నిండిన తర్వాత తల్లిపాల తో పాటుగా పౌష్టికాహారం అందజేయడం జరుగు తుందని దీన్ని సద్వినియోగపరుచు కోవాలని సిడిపిఓ తెలిపారు మరియు తల్లిదండ్రులు చిన్నపిల్లలు ఆరోగ్యం పట్ల ప్రత్యేకమైన దృష్టి కనబరచాలని తెలిపారు పుట్టిన పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి అన్నారు స్థానికంగా లభించే ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకున్నట్లయితే కిశోర బాలికలలో రక్తహీనత ఉండాలని సిడిపిఓ అన్నారు అంతేకాకుండా పిల్లలకు కిశోర బాలికలకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తల్లిదండ్రులు ఏరియాలోని మహిళా పోలీస్ కు లేదా అంగన్వాడీ కార్యకర్తకు తెలియజేయాలని వినుకొండ పట్టణంలోని అన్ని అంగనవాడి కార్యకర్తలకు తెలియజేయాలని వినుకొండ పట్టణంలోని అన్ని అంగనవాడి సెంటర్ నందు పౌష్టికాహార ఉత్సవాలు జరుగుతున్నాయని తెలిపారు .కార్యక్రమంలో ఎంఈఓ జఫరుల్లా ఖాన్ అంగన్వాడి టీచర్లు ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత పంచాయతీలకు ఉప ముఖ్యమంత్రి విరాళం అందించటం హర్షనీయం..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ప్రకృతి విపత్తు వరద వల్ల దెబ్బతిన్న ప్రజలకు వరద బాధితులకు సహాయార్థం రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.2 కోట్ల సొంత సొమ్ముని విరాళంగా అందించటం ఆయన మానవత్వానికి దాతృత్వానికి నిదర్శనమని పట్టణ ప్రధాన కార్యదర్శి గుప్తా శ్రీకాంత్ పేర్కొన్నారు. అంతే కాకుండా పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా, వరద ముప్పు బారిన పడిన గ్రామాల పునరనిర్మాణం కొరకు సహాయంగా సుమారు 400 పంచాయతీలకు గ్రామానికి రూ.లక్ష చొప్పున రూ.4 కోట్ల సొంత డబ్బుని విరాళంగా అందించి నందుకు, అలాంటి గొప్ప నాయకుడికి సైనికులుగా ఉనందుకు గర్వ పడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక నరసరావుపేట పట్టణం 3వ వార్డులో జనసేన పార్టీ తరుపున పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనంద్, మండల అధ్యక్షులు కిష్టం శెట్టి గోవింద్, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గుప్తా, పట్టణ ఉపాధ్యక్షులు చెన్నుపల్లి సాంబ, రొంపిచర్ల మండల అచ్చుల శ్రీను.. అచ్చుల సాంబశివరావు..మల్లి, బోనం జయరాం, వేములయ్య, కిష్టం శెట్టి సిద్దయ్య : జనసేన వీరమహిళలు మిరియాల సుబ్బమ్మ, జక్కం నిర్మల, అంబటి రేణుక, జడ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజిస్తున్నారు : సింగ్ అజిత్ కుమార్



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట పట్టణంలో సింగ్ అజిత్ కుమార్ సేవలు అభినంద నీయం తన సొంత నిధులతో వినాయకుని విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. తెలుగు దేశం పార్టీ నాయకులు అభిమానులు ఆదివారం రాత్రి సింగజిత్ కుమార్ ను విగ్రహాల వద్దకు ఆహ్వానించారు సుమారుగా 60 విగ్రహాల వరకు అజిత్ కుమార్ సుడి గాలి పర్యటన పట్టణంలో వినాయకుని విగ్రహాల ఉన్న అన్ని వినాయక విగ్రహాలను దర్శించి భక్తితో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలో సుఖాలే కాలనీలో 9 విగ్రహాలు, మార్కెట్ సెంటర్లో 11 విగ్రహాలు, గడియార స్తంభం సెంటర్లోని మరికొన్ని విగ్రహాలు, బొద్దుల పాలెం లోని ఎనిమిది విగ్రహాలు, ఉన్న వినాయక విగ్రహాలకుపూలమాల తో ఘనంగా పూజలు నిర్వహించారు . ర్యాలీలతో పూలమానాలతో ఏం మారారికష్టాలతో బాణాసంచారాలు కాలుస్తూ ఊరేగింపుగా అజిత్ సింగ్ ను స్థానిక టిడిపి నాయకులు తోడుకొని సుగాలీలు అజిత్ కుమార్ కు ఘనంగా స్వాగతం పలికి మండపాల వద్ద సుగాలీలు వారి నృత్యాలతో అజిత్ సింగ్‌ను ఘనంగా పూలమాలతో ఈ సందర్భంగా అజిత్ సింగ్ మాట్లాడుతూ పూజలన్నిటిలో వినాయక పూజ మొట్టమొదటి పూజ అని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించాలి అని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు లు వరద ప్రాంతాల్లో ప్రతిరోజు పర్యటిస్తూ వారికి రావలసిన ఆహార పదార్థాలు అందజేస్తూ సమస్యను పరిష్కరిస్తున్నారని వారికి పేరుపేరునా చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## తహసీల్దార్‌కి సత్కారం

**బొల్లాపల్లి, మేజర్ న్యూస్ :** బొల్లాపల్లి మండలం కొత్తగా నియమకుల అయిన తాహశీల్దార్‌ని బొల్లాపల్లి మండల తెలుగు దేశం పార్టీ ఎస్సీ నాయకులు ఆయనను కలిసి శాలువా తో సత్కరించి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ బొల్లాపల్లి మండలం ఎస్సీ ఎస్టీ బీసీలు ఉన్న మండలంకి తాహసిల్దార్ ఎవరు వచ్చినా వాళ్ళ పనులు చేయాలని విన్నపం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వారు మీసాల ఆథం,ధోరాడ్ల నరసయ్య,శిఖా రామయ్య,రాగిపటి దావీదు,స్వర్ణ నాగయ్య, మన్నెం బుడయ్య,ధూపాటి బాబు,మదాసు లాబాను, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ భక్తితో గణనాథుని పూజించాలి : ప్రత్తిపాటి వెంకట కుమారి



చిలకలూరిపేట మేజర్ న్యూస్ : చిలకలూరిపేట పట్టణంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి వెంకట కుమారి సుడి గాలి పర్యాటన చేశారు. సోమవారం పట్టణంలో, మండలం లో ఉన్న అన్ని గ్రామాలతో పాటు ఉన్న అన్ని వినాయక విగ్రహాలను దర్శించి భక్తితో ప్రత్యేక పూజలు నిర్వహించారు పట్టణంలో ఉన్న వినాయక విగ్రహాలకి పూలమాల తో ఘనంగా పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వెంకట కుమారి మాట్లాడుతూ పూజలన్నిటిలో వినాయక పూజ మొట్టమొదటి పూజ అని ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో గణనాథుని పూజించాలి అని రాష్ట్ర లో ఇప్పుడు వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులతో గురవుతున్నారు అని ఆ వినాయకుని దయవల్ల ఇప్పుడు వరదలు తగ్గుతున్నాయని ఈ విపత్తు ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో మాజీ మంత్రి చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావులు చాకచక్యంగా వ్యవహరించి రాష్ట్ర ని వరదలనుడి కాపాడేందుకు తన వంతు కృషి చేస్తూనారు అని అన్నారు అదేవిధంగా మన నాయకులు శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తుఫాన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రత్తిపాటి పుల్లారావు వరద బాధితుల సహాయార్థం ఆహారం అదే విధంగా చర్యలు తీసుకుంటు న్నారు అన్నారు.

# DSC/TET ENGLISH PRACTICE QUESTIONS

**1. The fish ...................... in water (Swim)**
1. Swimming 2. Swim
3. Swam 4. to swim

**2. We ...................... (play) cricket last sunday**
1. Had played 2. were playing
3. Play 4. Played

**3. We ...................... (Plant) flower plants every year.**
1. Planted 2. Plant
3. Plants 4. Had plant

**4. Choose the sentence that denotes habitual actions**
1. He cooked food deliciously.
2. India won the world cup in 1983
3. She sings on Independence Day every Year.
4. Vivekananda was born on 12th January.

**5. Look! They ...................... (play) cricket.**
1. Play 2. Playing
3. are playing
4. have been playing

**6. Ashok .................. (receive) the parcel tonight.**
1. will receive 2. receives
3. received 4. is received

**7. I .................... (cut) my finger, while I was cutting vegetables.**
1. cut 2. cutted
3. cuts 4. had cut

**8. Ranga fell down while he ............................ (run) a race.**
1. was run 2. had run
3. Had been running 4. was running

**9. When the merchant .................... (sleep), someone .............. (enter) his room quietly.**
1. slept, was entering
2. was sleeping, entered
3. was sleeping, had entered
4. slept, had slept.

**10. Choose the verb that is tell us about an action that is repeated (or) event that takes place regularly.**
1. worked 2. shall teach
3. comes 4. started.

**11. Where...................... you last week?**
1. are 2. was
3. is 4. were

**12. I .................... (be) a girl now.**
1. am 2. were
3. am being 4. was

**13. We use the following tense to express an action that is going to take place in future time.**
1. Simple future Tense
2. Present Perfect Tense
3. Past Perfect Tense
4. Past Continuous Tense.

**14. In the futre simple, the main verb is always in its ......................**
1. Present singular form
2. base form
3. Past Participle form 4. Past form.

**15. We ...................... (go) on a vacation at least once annually.**
1. will go 2. are going
3. go 4. went.

**16. Which type of adverbs are often used to indicate routine (or) repeated activities?**
1. manner 2. frequency
3. time 4. Place

**17. Choose the adverb that doesn't use with simple present tense.**
1. Twice 2. Sometimes
3. Never 4. Just

**18. We ...................... (have) dinner now.**
1. are having 2. have
3. had 4. has had

**19. Please be quiet, I'm ...................... (work)**
1. am working
2. has been working 3. are working
4. Working

**20. Yesterday the District Educational Officer visited our school. At that time we ..................... (Play) in the ground.**
1. were playing 2. have played
3. played 4. had played

**21. Choose the tense and verb that indicate ongoing action in the past**
1. Present Continuous - was / were + V4
2. Past Continuous - am / is / are + V4
3. Past continuous - was /were + V4
4. Present Continuous - am /is/ are + V4

**22. I ...................... (live) in Vijayawada for a long time.**
1. Lived 2. have lived
3. live
4. has been living

**23. Leena ...................... (write) her examinations and ...................... (go) home immediately.**
1. had written, went 2. wrote, went
3. wrote, had gone
4. was writing, went

**24. The Chief Guest ...................... yet.**
1. haven't arrived 2. has arrived
3. has not arrived.
4. had not arrived.

**25. The students .................. (finish) the english project in two days.**
1. Finish 2. Finished
3. will finish 4. has finished

**26. See! how the peacock ...................... (dance)**
1. dancing is 2. is dancing
3. dances 4. danced

**27. Syamendra Mohanda .............. (write) to Gurajada before he ........... (leave) Vizianagaram.**
1. had written, left
2. wrote, had left
3. was writing, left
4. wrote, was leaving.




# TENSES

**28. Aftger the fire ...................... (start), people ...................... (rush) out of the building.**
1. had started, rush
2. started, had rushed
3. was starting, rushed
4. had started, rushed.

**29. I ...................... (recognize) him immediately as I ...................... (see) him.**
1. recognized, saw
2. had recognized, saw
3. had recognized, was seeing
4. recognized, was seeing.

**30. Sujatha ...................... (arrive) at the station before the train ...................... (come).**
1. arrived, had come
2. had arrived, came
3. was arriving, came
4. had arrived, had came.

**31. I ...................... (buy) the ticket as soon as I ...................... (board) the bus.**
1. had bought, boarded
2. bought, boarded
3. bought, had boarded
4. was buying, boarded.

**32. After I ...................... (brush) my teeth, I ...................... (take) my breakfast**
1. had brushed, taken
2. brushed, had taken
3. had brushed, took
4. brushed, was taking.

**33. Choose the correct statement.**
1. The action which occured earlier, is expressed in the simple past tense.
2. The action which occured later, is expressed in the past perfect tense.
3. When two actions occur nearly simultaneously in the past, both are expressed in the simple past.
4. The action which occured earlier, is expressed in the past perfect continuous tense.

**34. No Sooner ...................... (put) the phone down than it ...................... (ring) again.**
1. I had put, rang 2. had I put, rang
3. had put I, rang 4. had I put, rings

**35. ...................... (arrive) at the station when the bus ...................... (come) in.**
1. I had hard arrived, came
2. Scarecely I had arrived, came
3. I had hardly arrived, came
4. I had scarcely arrive, come.

**36. ...................... (open) the door when the dog ...................... (enter) the room**
1. I had scarcely opened, entered
2. I had hardly opened, enter
3. Had I opened, entering
4. No Sooner had Opened I, entered

**37. It's 10 O'Clock. It's time you ...................... (go) to bed.**
1. to go 2. went
3. had gone 4. go

**38. I have seen the Taj Mahal. The meaning of the above sentence is :**
1. I knew the Taj Mahal. It was still fresh in the memory.
2. I Know the Taj Mahal. It is not still fresh in the memory.
3. I don't know the Taj Mahal. But it is still fresh in my memory.
4. I know the Taj Mahal. It is still fresh in my memory.

## ANSWERS

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)2 | 2)4 | 3)2 | 4)3 | 5)3 | 6)1 |
| 7)1 | 8)4 | 9)2 | 10)3 | 11)4 | 12)1 |
| 13)1 | 14)2 | 15)3 | 16)2 | 17)4 | 18)1 |
| 19)4 | 20)1 | 21)3 | 22)2 | 23)2 | 24)3 |
| 25)3 | 26)2 | 27)1 | 28)4 | 29)1 | 30)2 |
| 31)2 | 32)3 | 33)3 | | | |
| 34)2 | 35)3 | 36)1 | | | |
| 37)2 | 38)4 | | | | |



Karthik Nitturu
English Faculty
Anantapur

## వరద బాధితులకు సిబార్ అండ.. రూ.10. లక్షల చెక్కు సీఎంకు అందజేత



**గుంటూరు మెడికల్, మేజర్ న్యూస్ :** పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామంలోని. సిబార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్స్ తరఫున వరద బాధితులకు డాక్టర్ లింగమనేని కృష్ణ ప్రసాద్ సీఎం రిలీఫ్ ఫండ్ కు రూ.10 లక్ష చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అందజేశారు. దీంతోపాటు సిబార్ దంత వైద్య కళాశాల నుండి మందులు, వాటర్ బాటిల్స్, బట్టలు బిస్కెట్స్ , నిత్యవసర సరుకులను బాధితులకు పంపించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రమణారెడ్డి, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## విజనరీ లీడర్ అక్రమ నిర్భందానికి నేటితో ఏడాదిపూర్తి : కొమ్మాలపాటి



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక విజన్ ఉన్న నాయకుణ్ణి అక్రమంగా అరెస్టు చేసి, పైచాసిక ఆనందాన్ని పొందిన జగన్ మోహనరెడ్డి, తాను అరెస్టు చేసింది నీతి, నిజాయితీ నని ఒక వ్యక్తిని కాదని అన్నారు. చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం దిశగా పాలన సాగించారు కాబట్టే, చంద్రబాబు నాయుడు అరెస్టు తరువాత, తెలుగు రాష్ట్రాల లోని ప్రజలు రోడ్లపైకి రావడమే కాకుండా, ప్రపంచం లోని సుమారు 70దేశాల లోని ప్రజలు సంఫీభావం తెలిపారన్నారు.అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులపాటు, రాజమండ్రి జైలుకి తరలించి కనీస వసతులు కూడా కల్పించలేదన్నారు. నేర ఘటనలో చంద్రబాబు నాయుడుకి ప్రమేయమున్నట్లు ఎక్కడా కనిపించలేదని హైకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం అని తెలిపారు. కనీస వసతులు కూడా హైకోర్టు ఆదేశం మేరకు కల్పించారన్నారు. వైసిపి అవినీతి, అరాచక, అక్రమ అరెస్టుల వలనే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారన్నారు. ఇప్పుడు కూడ కూటమి ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి కృషి

### సమైక్య సంఘ కాపరుల సహవాస సమావేశంలో ఎమ్మెల్యే కన్నా




**సత్తెనపల్లి రూరల్ , మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి చేస్తామని, క్రైస్తవ సంఘాలకు చేయూతనందిస్తామని స్థానిక శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ రోడ్డులో గల షాలోము చర్చి నందు సోమవారం " సమైక్య కాపరుల సహవాస " సమావేశంలో తన ముఖ్య అతిథిగా పాల్గొనించారు . ఈ కార్యక్రమానికి యుపిఎఫ్ వ్యవస్థాపకులు సుధీర్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ.. క్రైస్తవ కమిటీ హాల్ నిర్మాణం కోసం కృషి చేస్తానన్నారు. పట్టణంలోనే పలు సమస్యలను సంఘ కాపరులు కన్నా దృష్టి తీసుకువెళ్లారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించి ,వినతిపత్రం అందించారు . కార్యక్రమంలో వివిధ గ్రామాల సంఘ కాపర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీలకు చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ శ్రీకృష్ణ




**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల అకాల వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన గ్రామ పంచాయతీలకు, పల్నాడు జిల్లాలో ఉన్న 15 గ్రామాలకు ఒక్కో గ్రామానికి లక్ష రూపాయల చొప్పున చెక్కుల పంపిణీ చేయాలని జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు సోమవారం పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు నరసరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ సయ్యద్ జిలాని లు గ్రామపంచాయతీలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు జి.వి.ఎస్.ప్రసాద్, పల్నాడు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్, వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాయల నాగ శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి బెల్లంకొండ ఈశ్వర్, పల్నాడు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి అంకమ్మరావు, రొంపిచర్ల మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అచ్చుల సాంబశివరావు, గురజాల వాసు రామ్, నారదాసు వెంకటేశ్వర్లు,తెడ్ల వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఆర్ల శ్రీనివాసరావు, సింధూకూరు శ్రీనివాసరావు, నక్క గుర్నాథ్ ఘోష్, జనసేన పార్టీ వీర మహిళలు జక్కా నిర్మల, అంబటి రేణుక, జడ శ్రావణి, నరసరావుపేట పట్టణ జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు దాసరి శివ లీల, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శిరాలు మల్లెపూల దుర్గకుమారి, జనసేన పార్టీ కార్యకర్తలు సయ్యద్ సుభాని, మధిర ఖాజా, కటారి హేమంత్, కృష్ణం శెట్టి ఏడుకొండలు, దమ్మ వళ్ళం కొండలు, అప్పిశెట్టి లక్ష్మీనారాయణ, రొంపిచర్ల జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ సింగరాజు సాయి, రొంపి చర్ల మండలం జనసేన పార్టీ యువ నాయకులు పగడాల రత్తయ్య, రొంపిచర్ల మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రౌతు మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు మద్దిరాల గంగాధర్, తిరుమల కొండ నరసింహారావు, అత్తులూరి సుబ్బు, డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం డెవలప్మెంట్ సొసైటీ అడ్వైజర్ మరియు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మాజీ ఇంచార్జ సభ్యులు ఎస్.కె. జిలాని మాలిక్, నరసరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు సయ్యద్ షబ్బీర్, అహమ్మద్, రామారావు,సింధు శివ, ఫరీద్, సాయిరాం, బెల్లంకొండ కృష్ణ, సాయి చంద్, ఖాసీం, భాను ప్రకాష్, చైతన్య, చావ రవి, రామిశెట్టి రామకృష్ణ, సురేష్, తేజ, విజయ్, గోపి, హనీ సైదా, కొవ్వూరి సంజీవరావు, సయ్యద్ మహబూబ్ సుభాని,పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గంలో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసేన పార్టీ అభిమానులు మరియు కూటమి నాయకులు తదితరులు హాజరై వరద పీడిత పంచాయతీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం విజయవంతం చేశారు.

## చంద్రబాబుపై జగన్ పెట్టిన కేసులన్నీ రాజకీయ కక్షతోనే : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఏడాది క్రితం ప్రతిపక్ష నేతగా ఉండగా నాటి జగన్ ప్రభుత్వం పెట్టిన కేసులన్నీ రాజకీయ ప్రేరేపితం, కక్షతోనే అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. అధర్మం తాత్కాలికంగా గెలవొచ్చు అని అంతిమ విజయం ఎప్పుడు ధర్మం వైపే ఉంటుందని, చంద్రబాబు అక్రమ అరెస్టుతో జగన్ అదే విషయాన్ని యావత్ దేశానికి చాటి చెప్పారన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ఏ తప్పు చేయలేదు కాబట్టే చంద్రబాబు జైలు నిర్భంధాల నుంచే ఫీనిక్స్ పక్షిలా ఎగసి మళ్లీ ముఖ్యమంత్రి సింహాసనం అందుకున్నారని తెలిపారు. 2023 సెప్టెంబర్ 9న నాటి వైకాపా ప్రభుత్వంలో చంద్రబాబు అర్ధరాత్రి అక్రమ అరెస్టుకు ఏడాది అయిన సందర్భంగా సోమవారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు ఎమ్మెల్యే జీవీ. కేవలం తనకు ప్రత్యర్థులు ఉండకూడదనే జగన్ ఆ రోజు తప్పుడు నిర్ణయంతో నిరంకుశంగా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు జీవీ. 53రోజుల నిర్భంధంతో జైల్లోనే చంద్రబాబును అంతం చేయాలని జగన్ కుట్రలు పన్నారన్నారు. ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని 74 ఏళ్ల వయస్సులో కారాగారంలో అనేక కష్టాలు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకపోతే అక్రమ అరెస్టులో జగన్ ఉద్దేశాలు ఏవైనా, చంద్రబాబు, తెలుగుదేశానికి మంచే జరిగిందని ప్రజల ప్రార్థనలు, దేవుడి దీవెనలు సత్యం వైపే ఉండడంతో చంద్రబాబు రెట్టించిన బలంతో తిరిగి వచ్చారన్నారు. జగన్, దారి తప్పి అతడికి కొమ్ము కాసిన వాళ్లెవరూ ఒక్కటంటే ఒక్క కేసులో కూడా చంద్రబాబు తప్పు చేశారని జగన్ రెడ్డి నిరూపించ లేకపోయారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**మాచవరం, మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాష్ మహేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మాచవరం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాగిడి నరేష్ ఆధ్వర్యంలో మాచ వరం బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జడ్పిటిసి జె శివ యాదవ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నియోజకవర్గంలో పల్నాడు మణిహారం మెడికల్ కళాశాల ఏర్పాటుకు, పిడుగురాళ్ల భగీరధుడు ఇంటింటికి కుల ఏర్పాటు, బైపాస్ రోడ్డు, దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీలు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన కృషి ఎనలేనిది అన్నారు. సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు తీయించారన్నారు. మండలంలోని వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలుచోట్ల మహేష్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పలు నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న , శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మారెడ్డి, ఎంపీపీ టు చింతపల్లి జానకి పెద్ద సైదా, వైస్ ఎంపీపీ చింతపల్లి నన్నే, పిడుగురాళ్ల మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ వంకాయల రమేష్, జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ అల్లాబక్షు, సర్పంచులు ముండ్లపాటి పుల్లమ్మ ఆంజనేయులు, ఎం.మంగమ్మ రామకోటయ్య, దొండే టి .కృష్ణారెడ్డి, గాదె కనక రెడ్డి, పెరుగు రోసయ్య, అలవాల లక్ష్మి స్వామి, సొసైటీ మాజీ అధ్యక్షులు వట్టే రామిరెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ షేక్ మహమ్మద్ జానీ, ఎంపీటీసీ సిహెచ్ గురవయ్య, జి డి సి బ్యాంకు మాజీ డైరెక్టర్, వెలిశాల అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ టీ నాగేశ్వరావు, మాజీ ఎంపీటీసీ సింగడాల మొక్కంటి, అంబటి కోటయ్య, కవాటి శ్రీను, కిషోర్ ,నవీన్, పాల్, రాకేష్, కోడూరి బాలయ్య, రాగిణి శేషగిరి, రాగిడి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు డాక్టర్ శరత్ బాబు సాయం



**గుంటూరు మెడికల్ :** వరద బాధితులను ఆదుకునేందుకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు వెల్లువలా వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన తెలుగువారు బాధితులను ఆదుకునేందుకు తమ వంతు చేయూతనిస్తున్నారు. వదర బాధితులను అందే సహాయ చర్యలను నిత్యం పర్యవేక్షిస్తూ 9 రోజులుగా విజయవాడ కలెక్టరేట్ లోనే ఉంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి పలువురు విరాళాల చెక్కులను అందజేశారు. దాతలకు సీఎం అభినందనలు తెలిపారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను తిరిగి సాధారణ స్థితికి చేర్చేందుకు తమ వంతు సహకారం అందిస్తున్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. సీఎంను కలిసి విరాళాలు అందించిన వారిలో విజయ శ్రీ హాస్పిటల్ చెందిన డాక్టర్ శరత్ బాబు , డాక్టర్ ప్రశాంతి ఐదు లక్షల రూపాయల చెక్కుని ముఖ్యమంత్రికి అందజేశారు ఈ వరదలు విజయవాడలో కొన్ని ప్రాంతాలని అతలాకుతలం చేశాయని అయినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పగలు రాత్రి శ్రమిస్తూ పెద్ద ఆపదనుండి విజయవాడ ప్రజల్ని కాపాడారని ఆయన తెలియజేశారు